|౪|

# విషయ సూచిక

'బనీను కి స్త్రీలింగం బాడీట—'

పద్యం బనీనులా దండాన వ్రేలాడుతుంటే గేయం బాడీలా గాలిలో ఎగుర్తూ వుంటుందిట. ఏదైనా విషయసూచిక చూస్తుంటే నాకు గృహ రాక్షసి (ఇల్లాలు అనగా బెడ్ రూం లైటు పడక గదికి కాంతిని ఇచ్చు

నది) రకరకాల బట్టలనుతికి ఆరవేసే దృశ్యం చప్పున స్ఫురణకు వస్తుంది.

సీరియల్ నవల దండాన ఆరేసిన చీరలా కనిపిస్తే వ్యాసం పిట్టగోడమీద ఆరేసిన లుంగీలా ఎగురుతుంది.

సరే "కార్టూన్ల"ను. అండర్ వేర్సుతో పోలిస్తే "జోకు"ల్ని చడ్డీలనవచ్చు.

"స్కెచ్" వల్లెవాటులా గుంటే "కథానికలు" పరికిణీలలా వుంటాయి.

"సంపాదకీయం" పంచెలా వుంటే "రాజకీయ వ్యాసం" తువ్వాలులాగుంటుంది.

ముఖచిత్రం ఎలా వుండాలి?

రవికలా ముచ్చటగా వుండాలి:

ఉపమా కాళిదాసుకి ఇష్టంట-

నాకూ యిష్టమే:

కొత్తచీర ఆకర్షించినట్టు సీరియల్నవల ఆకర్షించాలి.

బాత్ రూమ్‌లో వున్నా. వడకగదిలో వున్నా. కూర తరుగుతున్నా. కుంపటి వెలిగిస్తున్నా-ఇల్లాలి మనసు తరువాత చాప్టరుమీదే లగ్నం కావాలి. ఇవతల పోపు మాడినా ఫరవాలేదు. కుంపటికాలిపోతున్నా డామ్ కేర్- జోకుల్ని చదువుతూంటే- కార్టూన్లని చూస్తోంటే బాడీ బిగించక పోయినా, జాకెట్ పిన్ను పెట్టుకోకపోయినా, పవిట కాస్త పొడుగయినా. చోళీ తిరగేసి తొడుక్కున్నా. రిబ్బనును కాటుకలో ముంచేసినా ఫేస్ పవుడ రనుకొని కాల్‌గేట్ టూత్ పవుడరు

ముఖానికి పులుముకున్నా. సవరం పైకి కనిపించేట్లు జడ అల్లుకున్నా క్షమించాలి. ఆడమనసు బయట పెడేస్తున్నందుకు క్షమించాలి కాఫీ వడపోసుకునే గుడ్డ కనిపించకపోతే ప్రాణంమీదకొస్తుంది. సయిన్సు - విజ్ఞానం. వల్లకాడు ఈ శీర్షికలు కాఫీ వడపోసుకునే గుడ్డ లాటివి. వారఫలాలు చూస్తోంటే నాకు కూరలు తెచ్చుకునే సంచి జ్ఞాపకం వస్తుంది. సరే నిక్కర్లు, గవున్లు చిన్న చిన్న చొక్కాలు వీటిని చూస్తోంటే పిల్లల గేయాలూ, పిట్టకథలూ కబుర్లూ, కాకరకాయాలూ జ్ఞాపకాని కొస్తాయి. ఎందుకో మతం గురించీ దేవుడి గురించీ గుళ్ళ గురించీ. గుడిగోపురాల గురించీ వ్రాసినవని చదువుతుంటే మడిబట్టలు జ్ఞాపకాని కొస్తాయి.

సెక్సు కథల్ని పోల్చాలంటే (దాని మొహానికా చెడ్డీ బాడి కూడా వున్నా లేనట్టే) అనిపించే నాటు సినిమాల్లోని శృంగారం పేరిట షాక్ కలిగించే నృత్యాలు - ఆ వుద్రేకపూరిత వాతావరణంలో వారు కట్టుకున్న చిన్న చిన్న దుస్తులు జ్ఞాపకం వస్తాయి. ఇవి ఫలానా తార నృత్యంలో కట్టుకున్న దుస్తులు అని వేలంపాట పెడితే రసికజన మనోభిరాములు వెర్రెత్తినట్లు కొనుక్కుపోతారు. ఇవి నా దుస్తులు అని ఆ తార సర్టిఫై చేస్తేచాలు....జనం ఎగబడక పోతే ప్రజా స్వామ్యంమీద ఒట్టు!

సినిమా శీర్షిక ఎన్ని బొమ్మలు వేసినా ఎంత చదివినా తనివి తీరదు - డన్‌లప్ పరుపుమీద డబుల్ బెడ్ మీద వేసిన రంగుల దుప్పటిని చూడగానే కళ్ళు వాలిపోయి మనసుకి మత్తెక్కించేయాలి. అలు గుడ్డ లేకపోతే ఇల్లాలికి విరగకొట్టు కున్నట్లు వుంటుంది. విమర్శల దూషణభూషణ తిరస్కారాదులు ఇవి అలుగుడ్డ లాటివి. దాన్ని కూడా వుతికి ఆరవేయాలి కదా!

పోతే రేడియో శీర్షికను దిండు గలేబుల్తో పోలిస్తే తప్పేమిటి?

పత్రికలో ఎడనెడా కనిపించే ఛాయాచిత్రాలు (ఛాయ అనే అమ్మాయిఫొటోలు కావు) చెయ్యూపడానికి పనికొచ్చే చేతిరుమాళ్ళ లాటివి. ఇప్పుడు ఇష్టమైన వాళ్ళకు సంజ్ఞామాత్రంగా అమ్మాయిలు, అబ్బాయిలూ చేతులూపుతున్నారుకాని, ఆ చేతిలో రుమాలావుంటే, గాలిలో ఆ రుమాలను అలా అలా వూపుతూంటే అది ఎవర్నో ఒకర్నే వుద్దేశించినప్పటికీ మిగతావాళ్ళకు కూడా చూడముచ్చటగా వుంటుంది. రుమాల విసరటం ఆరంభించాక క్రమేపీ పూలు విసురుకోవడం వరకూ ఎలానూ వస్తుంది. రుమాలు లేకుండా పరికిణీ లాటి ప్రేమకథ రాయడం కష్టం!

కొన్ని శీర్షికలు - ఢిల్లీలేఖ, హైదరాబాదులేఖ ఇవికూడా దిండు గలేబుల్లా వుంటాయన్నందుకు పాఠకీ పాఠకులు కోపగించుకొనకుందురు గాక. దిండు గలేబులు దిండ్లను అలంకరించుతాయి కదా భార్యాభర్తలు, ప్రేయసీ ప్రియులు ఆ దిండ్లతోటికదా పరస్పరం కొట్టుకునేది. మిగితా శీర్షికలమధ్య ఈ శీర్షికలు భార్యాభర్తలు ఒకరి మీదొకరు అలిగి విసురుకు నేదిండ్ల లాటివి. (అంటే గలేబులు ధరించిన దిండ్లని అర్థం)

విషయసూచికలో పంట్లాములు - కోట్లు, పట్టుచీరలూ స్వెట్టర్లూ - యిలాటివీ వదిలేశానని కొంతమందికి కోపం వస్తుంది ఇతర దేశాల అమెరికా - రష్యా వగైరా వగైరా వారిప్రచార శాఖవారు యిచ్చిన ఆర్టికల్సు పడుతూవుంటాయి పత్రికల్లో. (కాల్గారి కాదు, కావాలనే).

అవన్నీ ఫంట్లాములూ, కోట్లు, బుష్షర్ట్లా వుంటాయంటే తప్పులేదను కుంటాను.

సరే-చాకలిపద్దు అనగా విషయసూచిక పూర్తయిందనుకుంటాను.

ఏవన్నా మర్చిపోయానా?

ఆ అన్నట్లు.... టోపీల సంగతి వ్రాయడం మర్చిపోయాను. స్వెట్టర్లని దేనితో పోల్చాను? క్రీడాలోకాన్ని స్వెట్టర్లతోనూ, సాక్స్ తోను పోల్చవచ్చు నాకిష్టమైన నారీలోకాన్ని - టోపీతో పోల్చటం సబబుకాదు. టోపీతో పోల్చడానికి ఒకే ఒక శీర్షిక వుంది- అది ఉత్త రాల శీర్షికా, పశ్నోత్తరాల శీర్షికా — ఏదైతే బావుంటుందో మీరే చెప్పాలి.

వ్యాపార ప్రకటనలను టోపీలతో పోల్చాలనీ ఉత్తరాలు - ప్రశ్నో త్తరాలను తలపాగాలు, కండువాలతో పోలిస్తే బాలని అభిజ్ఞ వరాలు వాకంటున్నారు.

పుస్తక సమీక్ష నెక్టైలాడిదట. పీకకు వురిత్రాడు ఆడవానికి పుస్తెల తాడులా-పుస్తక సమీక్ష మంగళ ప్రదమైనదీ - పుస్తకం తరు వాత ఇంట్లోంచి పారిపోయేది వనితయే గదా! (పారిపోవడ మనగా మొగుడితో అత్తారింటికి కట్నండబ్బులు్నచ్చుగుని లేచిపోవడం అన్న మాట.) ఇంకా ఏవన్నా మర్చిపోయానేమో నా విషయసూచికలో-

ఏదో కిల్లీలో మిఠాయి ఎక్కువేసినట్లు కాఫీలో రెండు చెం చాల పంచదార ఎక్కువైనట్లు, అనిపిస్తే మొహం చిట్లించుకోకండి.

గ్లాసుడు తేనే మీ కిష్టమా, కప్పు కాఫీ యిష్టమా-అంటే కప్పు కాఫీయే కావాలంటాడు మీరు, నాకు తెల్సు.

మీ ముందు ఒక బాటిల్ తేనె సీసా వుంచాను.

అది రుచా అధరామృతం రుచా. ఇంటికెళ్ళి గృహ రాక్షసి నడిగి ఏది కావలిస్తే అదే అడిగి పుచ్చుకోండి.

నవారుతో పోల్చదగిన దేది?

పత్రికలో తేదీ. పేరు. పేజీ నెంబరు నవారు కాకపోతే మరేం టోయ్ ఫ్రండూ.

ఈ విషయసూచిక ఇలా మక్కికి మక్కి కంఠతా పట్టారంటే పిచ్చాసుపత్రికేనా పంపిస్తారు. నెత్తిన మేకుకొట్టి పూలదండేనా చుడతారు. ప్రజలు: (అయ్యో లాల్చిసంగతి మర్చిపోయాను ఇప్ప)